# సరిహద్దు ప్రాంతాల్లో పకడ్బందీ నిఘా

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- వాడపల్లి, టేల్‌పాండ్ సరిహద్దు చెక్‌పోస్టుల పరిశీలన



వాడపల్లి వద్ద సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

దామరచర్ల, అక్టోబర్ 13 : సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలనీ కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని వాడపల్లి చెక్‌పోస్ట్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. పక్కనే ఉన్న ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది వాహనాల తనిఖీల గురించి అడిగి తెలుసుకున్నారు. వాహనాల రద్దీ సమయంలో అందరూ సహకరించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున సరిహద్దు ప్రాంతాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి, సీఐ సత్యనారాయణ, తాసీల్దార్ జవహర్‌లాల్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఆర్ఐ సతీశ్, ఎస్ఐ రవికుమార్ పాల్గొన్నారు.

## టేల్‌పాండ్ చెక్‌పోస్ట్ పరిశీలన

అడవిదేవులపల్లి : మండలానికి చేరువలో ఉన్న ఆంధ్రా–తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని టేల్‌పాండ్ చెక్‌పోస్ట్‌ను కలెక్టర్ ఆర్వి.కర్ణన్ పరిశీలించారు. ఆధారాలు చూపని నగదు, మద్యం, ఇతర అనుమానాస్పద వస్తువులను సీజ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సీఐ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎండీ.మసూద్‌షరీఫ్, ఎస్ఐ హరిబాబు, ఆర్ఐ రామకృష్ణ ఉన్నారు.

# పత్తి అమ్మకాలకు ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి

- ఏఓ సైదానాయక్

మాడ్గులపల్లి, అక్టోబర్ 13 : పత్తి కొనుగోళ్లకు సీసీఐ కొత్త నిబంధనల మేరకు రైతులకు ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి అని ఏఓ సైదానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఆధార్ బయోమెట్రిక్ నిర్ధారణ అయిన తర్వాతనే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియలో భాగంగా తొలుత రైతు వేలి ముద్రలను నిర్ధారణ చేస్తారని, ఒకవేళ వేలిముద్రల ద్వారా నిర్ధారణ కాకపోతే ఐరీస్ స్కానింగ్ చేయాలని సీసీఐ నిర్ణయించిందన్నారు. వేలి ముద్రలు, ఐరీస్ విధానం ద్వారా కూడా ఆధార్ ధ్రువీకరణ అవ్వకపోతే ఓటీపీ, క్యూఆర్ కోడ్ స్కాన్ ప్రక్రియను చేపడ్తారని తెలిపారు. 2023–24 వానకాలం సీజన్ నుంచి ఈ నిబంధనలను సీసీఐ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పత్తికి మద్ధతు ధర రూ.7,020 చెల్లించడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డులేని వారు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతోపాటు పాన్‌కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్ పుస్తకం వంటి గుర్తింపు పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

**SSC మెమో పోయినది**
పొడుగు శోభారాణి D/o.వీరసామి, R/o.శ్రీరంగపురం, కోదాడ, తేదీ:05/10/2023 నాడు నా యొక్క SSC మెమో జిరాక్స్ సెంటర్‌కి వెళ్తుండగా పోయినది. Roll No.0428978, దొరికినవారు సంప్ర॥9951326070.
NLG-

**వర్కర్స్ కావలెను**
నల్లగొండలోని మా కార్ డెకర్స్ షోరూంలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. వర్క్ నేర్పించి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥7075851073.
NLG-323431

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# కాల్వ నీళ్లతో వరికి ఊపిరి

- ఎండుతున్న పొలాలకు ఊరట
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతాంగం



తిమ్మారెడ్డిగూడెం పరిధిలో లిఫ్ట్ ద్వారా వస్తున్న నీరు

వేములపల్లి, అక్టోబర్ 13 : వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో ఈ ఏడాది నాగార్జునసాగర్ జలాశయం నిండలేదు. దాంతో సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు కింద పంటలు సాగు చేసిన అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బోరుబావులు కూడా సరిగ్గా పోయక పోవడంతో పంటలు ఎండిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. రైతుల ఇబ్బందులను గుర్తించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం కేసీఆర్ సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. దాంతో గత నాలుగు రోజుల నుంచి సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల కొనసాగుతున్నది. లిఫ్ట్ మోటార్లను ఆన్ చేసి కాల్వలకు నీటిని విడుదల చేయడంతో లిఫ్ట్‌ల కింద రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాగార్జున సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని ఎత్తిపోతల పథకాలకు మహర్దశ పట్టింది. గత వివక్షతను రూపుమాపుతూ చేపట్టిన లిఫ్ట్‌ల ఆధునీకరణ పనులతో తిమ్మారెడిగూడెం, మొల్కపట్నం, సల్కునూరు గ్రామాల్లో సుమారు 4,500 ఎకరాలకు జీవం లభించింది. సమైక్య పాలనలో సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్ట్‌ల నిర్వహణను రైతులే చూసుకోవాల్సిన దుస్థితి. దాంతో రైతులు ఎన్నో కష్టాలను ఎదుర్కొనేవారు. షెడ్డుకు రెండు లేదా మూడు మోటర్లు ఉండేవి. ఈ మోటర్లు తరుచూ ఒకదాని తర్వాత ఒకటి కాలిపోవడంతో రైతులు విసిగి వేసారేవారు. సమైక్య పాలనలో రోజులో కష్టంగా 6 గంటలు మాత్రమే కరెంట్ ఇవ్వడంతో రైతుల పొలాలకు సరిగ్గా నీరందక ఎండిపోయేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇప్పుడు లిఫ్ట్‌ల కింద సాగు చేసుకునే రైతుల కష్టాలు తీరడంతో పాటు అధిక దిగుబడిని సాధిస్తున్నారు. తెలంగాణ సర్కార్ లిఫ్ట్‌ల ఆధునీకరణతో పాటు 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ఇదివరకటితో పోలిస్తే సుమారు 1,700 ఎకరాలు సాగులోకి వచ్చిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం షెడ్డు మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెం గ్రామంలో ఉండగా లిఫ్ట్ కాల్వ మాత్రం వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెం పరిధిలో సాగు విస్తీర్ణం 1,150 ఎకరాలుగా ఉన్నది. 40 ఎండ్ల చరిత్రలో లిఫ్ట్‌ల కాల్వ నుంచి తిమ్మారెడ్డిగూడెం జగ్గం చెరువుకు చుక్క నీరు పోయింది లేదు. ప్రస్తుతం ఈ లిఫ్ట్ ద్వారా చెరువు నిండు కుండలా మారడంతో పాటు ఈ చెరువు కింద సుమారు 250 ఎకరాలు సాగు అవుతున్నది. సల్కునూరు పరిధిలోని లిఫ్ట్ ఎల్–18,19 కింద సుమారుగా 2,100 ఎకరాలు సాగవుతున్నది. మెల్కపట్నం శివారులోని భూమి ఎల్–17 లిఫ్ట్ కింద 1,050 ఎకరాలు సాగవడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.



తిమ్మారెడ్డిగూడెం లిఫ్ట్ పరిధిలో సాగవుతున్న వరి పొలం

## పొలాలను కాపాడిన దేవుడు సీఎం కేసీఆర్



వర్షాభావ పరిస్థితుల్లో పంటలు ఎండిపోతున్న తరుణంలో దేవుడిగా సీఎం కేసీఆర్ ఆదుకుని సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయడంలో పంటలకు జీవం వచ్చింది. సమైక్య పాలనలో లిఫ్ట్‌ల ఆధునీకరణ చేయక పోవడంతో పొలాలకు నీరు అందించాలంటే రాత్రిళ్లు ఇల్లు వదిలి పెట్టి తెల్లవారేదాక పొలం దగ్గరనే ఉండేవాళ్లం. అయినప్పటికీ నీరు అందక పొలాలు ఎండి పోయేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో లిఫ్ట్‌లకు మహర్దశ రావడంతో రైతుల ఇబ్బందులు తొలగిపోయాయి. ఇప్పుడు పొలాలు నీరు పారించేందుకు రాత్రి పూట పోయే బాధ లేదు.

– మేకల సంజీవరెడ్డి, రైతు, తిమ్మారెడ్డిగూడెం

# కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ, అక్టోబర్ 13 : స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2, ఉమెన్ ఎంపవర్‌మెంట్, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మేరి మాటి మేరా దేశ్‌లో భాగంగా కలశయాత్ర, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం నిర్మించే అమరవీరుల స్థూపం కోసం మట్టిని, బియ్యంను సేకరించడం జరిగిందని తెలిపారు. కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్, కల్చరల్ కమిటీ కన్వీనర్ రామ్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ టి.వెంకటరమణ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ సునంద, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.




బతుకమ్మలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు

# బీఆర్ఎస్‌లో చేరికలు



కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిని ఆహ్వానిస్తున్న నాయకులు

మాడ్గులపల్లి, అక్టోబర్ 13 : మండలంలోని బొమ్మకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 కుటుంబాలు ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పోకల రాజు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మారుతి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కాసరాబాద్, ఎండ్లపల్లి, రామారం, కేటీ అన్నారం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ మనోహర్, ఇరిగేషన్ ఏఈ పాండూనాయక్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.